# రేపటితో ముగియనున్న వైన్స్ టెండర్లు

- ఈనెల 27న కలెక్టర్ సమక్షంలో మద్యం షాపుల డ్రా తీయనున్నట్లు వెల్లడి
- తలకొండపల్లి మండలంలో మూడు వైన్స్ షాపులకు 141 టెండర్లు
- వైన్స్ టెండర్ల డ్రా విషయంలో ఆశవాదుల్లో ఉత్కంఠ



వివరాలు 5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 22, అక్టోబర్ 2025
www.prajajyothinews.com




# కాంగ్రెస్ పాలనలో ..
# బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మరబోయిన రవి యాదవ్ మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి బస్తీ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం, సదుపాయాల అభివృద్ధి పట్ల బీఆర్ఎస్ పార్టీ చూపిస్తున్న అంకితభావానికి నాయకులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ బస్తీలో ఉండే ప్రజలను సుస్తీ చేసి నయం చేసే విధంగా కేసీఆర్ గారు పనిచేసిన బస్తీ దవాఖానలు. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలే

వివరాలు 4లో..

## సదర్ పండగ అంటేనే యాదవులకు ప్రత్యేకత

- కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నార్సింగిలో ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు
- పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



4 లో..

## కంటోన్మెంట్ లో 303 కోట్ల వ్యయంతో...
## భారీగా నాలాలు, డ్రైనేజీల నిర్మాణం

- ప్రజల సూచనలతోనే పనులు ప్రారంభిస్తాం ఎమ్మెల్యే శ్రీగణేష్



2 లో..

## కంటోన్మెంట్ లో 303 కోట్ల వ్యయంతో...

# భారీగా నాలాలు, డ్రైనేజీల నిర్మాణం

### - ప్రజల సూచనలతోనే పనులు ప్రారంభిస్తాం

### ఎమ్మెల్యే శ్రీ గణేష్



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి కేటాయించిన రూ. 303 కోట్ల నిధులతో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రజల సూచనలు, భాగస్వామ్యంతో జరగాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు ప్రస్తుత సీఈఓ మధుకర్ నాయక్, నూతన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది ను ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్క్రో ఖాతాలో జమ అయిన నిధులను పారదర్శకంగా వినియోగించి, ప్రజల అవసరాల ఆధారంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనలను స్వాగతించిన అధికారులు బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో హెచ్ఎంటీపీఏ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజలకు పిలుపునిస్తూ నియోజకవర్గ ప్రజలు, మేధావులు తమ ప్రాంతాల్లో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించిన సూచనలు, సలహాలను నేడు ఉదయం 11 గంటలకు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి వచ్చి వినతిపత్రాల రూపంలో అందజేయాలి తెలిపారు. కంటోన్మెంట్ చరిత్రలో ఇంత భారీగా నిధులు రావడం ఇదే తొలిసారి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలి అని పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే డీఈఓ దినేష్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమై తిరుమలగిరిలోని బి -1 ల్యాండ్స్ పరిధిలో ఉన్న 4. 71 ఎకరాల భూమిని క్రిస్టియన్ సెమెట్రీ నం. 5కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే "ఎక్స్చేంజ్ ఆఫ్ ల్యాండ్" విధానంలోనైనా ఈ భూమి కేటాయింపులు చేయాలని, అవసరమైతే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.

# మెడిసిటీ ఆసుపత్రిలో 97ఏళ్ల రోగికి శస్త్ర చికిత్స విజయవంతం

**మేడ్చల్, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** మూత్ర విసర్జన అలాగే అందుకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న 97 ఏళ్ల వృద్ధుడికి ఎల్లంపేట మున్సిపాలిటీలోని మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్సను చేపట్టి సమస్యను పరిష్కరించారు. మంగళవారం ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని ఘనపూర్లో ఉన్నటువంటి మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 97 సంవత్సరాల వయసున్న అజీజ్ మూత్ర విసర్జన సమస్యతో బాధపడుతూ పలు ఆసుపత్రులకు వెళ్ళినా పరిష్కారం దొరకలేదని, అతనికి మెడిసిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్స నిర్వహించి మెడిసిటీ ఆస్పత్రి ప్రత్యేక ఘనత సాధించిందని అన్నారు. మూత్రాషయ ఇబ్బందులు పడుతూ మెడిసిటీ ఆస్పత్రికి వచ్చిన రోగిని పరిశీలించగా బెనిగిన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లాసియా వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించామని వైద్యులు తెలిపారు. ఇందుకుగాను పలు విభాగాల వైద్యుల సహాయంతో ట్రాన్స్ యురెత్రల్ రిసెప్షన్ ఆఫ్ ప్రోస్టేట్ అనబడే శాస్త్ర చికిత్స అందజేసి సమస్యను పరిష్కరించామని డాక్టర్ నితీష్ బట్టల చెప్పారు. రోగి వయసు కారణంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకొని శస్త్ర చికిత్సను విజయవంతం చేసి రోగి పూర్తిగా కోలుకునేంతవరకు పూర్తిగా పరిశీలించామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు



ఉన్న రోగులు మెడిసిటీ ఆసుపత్రి ద్వారా పరిష్కారాన్ని పొందుతారని స్పష్టం చేశారు. మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారి ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతో వైద్యం అందిస్తున్నామని ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ చెప్పుకొచ్చారు. రోగి అజిత్ కుటుంబ సభ్యులు మెడిసిటీ ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లింగంపల్లిలో ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

### - ఏఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు రేవంత్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రేవంత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా షుగర్, బీపీ, కంటి, దంత, కిడ్నీ, స్త్రీ రోగాల వైద్యుల ద్వారా పరీక్షలు చేపట్టగా, వందలాది మంది లబ్ధిపొందారు. వృద్ధులు, మహిళలు, యువత అధికంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన మందులు, వైద్య సూచనలు అందించారు. రేవంత్ ముదిరాజ్ జన్మదినానుకా శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, సామాజిక సేవకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు క్యాంప్‌కు హాజరయ్యారు. రేవంత్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు ప్రశంసించారు. ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో ఆయన ముందుండి సేవచేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.... సమాజ సేవే తనకు ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అవసరమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాంప్ విజయవంతం చేయడంలో ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు, యువత, వైద్య సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానికులు రేవంత్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలా ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరం ప్రజల మనసుల్లో సానుకూల స్పందనను రేకెత్తించింది. ఆరోగ్య సేవల ద్వారా రేవంత్ ముదిరాజ్ జన్మదిన వేడుక సామాజిక సేవా కార్యక్రమంగా మలచుకోవడం విశేషంగా నిలిచింది అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు.



## కంటోన్మెంట్ అభివృద్ధికి మధుకర్ నాయక్ సేవలు మరువలేనివి జంపన ప్రతాప్..


### నూతన సీఈఓ కు శుభాకాంక్షలు తెలిపిన జంపన ప్రతాప్..





**బోయిన్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** పదోన్నతి పై ఢిల్లీకి బదిలీ అయిన సీఈఓ మధుకర్ నాయక్ సేవలు కంటోన్మెంట్ ప్రజలు ఎప్పటికీ మరువరని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. మంగళవారం బోర్డు కార్యాలయంలో జంపన ప్రతాప్, డీఈఓ దినేష్ రెడ్డి, సీఈఓ మధుకర్ నాయక్, నూతన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేదిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, "ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కంటోన్మెంట్ అభివృద్ధికి 303 కోట్ల రూపాయల నిధులు కేటాయించేందుకు మధుకర్ నాయక్ విశేషంగా కృషి చేశారు. ఆయన సేవలు స్మరణీయమైనవి" అని అన్నారు. అదేవిధంగా నూతన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేదికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ భాటియా, షకీబ్ హుస్సేన్, రమేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతకు తృటిలో తప్పిన పెను ప్రమాదం



**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ నేత ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు కాకి కృష్ణ తన స్వగ్రామం రాంపూర్ నుండి ఆమనగల్ పట్టణానికి మంగళవారం ఉదయం తన కారులో బయలుదేరా రు. మార్గ మద్యలో జంగారెడ్డి పల్లి గ్రామ శివార్లలో అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా అడవి పందులు రావడంతో కారు ఒక్క సారిగా అదుపుతప్పి చెట్ల పొదల్లోకి వెల్లింది అక్కడ కాకి కృష్ణకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముద్దం మల్లికార్జున్ యాదవ్...



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్‌లోని హాస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం మల్లికార్జున యాదవ్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు బాలేశం రాము, మహంకాళి వీరేశం, అశోక్ బి, వీరేశం వెంకటేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు..



**బోయిన్ పల్లి, అక్టోబర్ 21. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ సీనియర్ నాయకులు మంగళవారం దీపావళి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని కలసి శాలువా కప్పి సన్మానించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, బీసీ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, నాయకులు పిట్ల రాజు, కుమ్మరి బాలరాజ్, రాజు గౌడ్, కుమ్మరి దేవేందర్, పోచయ్య, వెంకటేష్, అశోక్, నందు యాదవ్, రాజు యాదవ్, వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ 2లో ఘనంగా అమావాస్య అన్నదాన కార్యక్రమాలు..

### కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్...



**బోయిన్ పల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని, మంగళవారం కంటోన్మెంట్ రెండవ వార్డు పరిధిలోని ఉషా గోడౌన్స్, రాసూల్‌పురలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లిలోని ప్రసిద్ధ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథుగా బోయిన్ పల్లి వ్యవసాయ మాజీ చైర్మన్ శ్రీ టి. ఎన్. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అరుణ్ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు జక్కుల సాయి, జక్కుల క్రాంతి మాట్లాడుతూ, ప్రతి అమావాస్యకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దాతల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వార్డు 2 నిర్వాహకులు రవికుమార్, నర్సింహారెడ్డి, సంగారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తలసానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశం రాజన్



**సికింద్రాబాద్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బన్సీ లాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం రాజు మాజి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్. వెంకటేశం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ సేవలు విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

### - మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు సంబంధించి పరిశీలకులు ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఒంటేరు ప్రతాపరెడ్డి, ఆదర్శ్ రెడ్డి, రాజ నర్స్, కోఆర్డినేటర్ సతీష్ అరోరాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ జూబ్లీహిల్స్ లో అత్యధికంగా నిరు పేదల నివసిస్తున్న నేపథ్యంలో



గత పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు అందాయి అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత విధ్వంసం జరిగిందో ప్రజలకు తెలుస్తుందని ఇవన్నీ కూడా ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.

# నిరుపేదలకు బస్తీ ధావఖానాలను అందుబాటులోకి తెచ్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

### - ప్రస్తుతం బస్తీ దవాఖానాలో ప్రజలకు కావలసిన మందులు అందుబాటులోకి లేవు
### - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు బస్తీ దావఖానాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందుబాటులోకి తెచ్చారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ జనతానగర్ లోని బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. బస్తీ దవాఖానాలో ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని, వెంటనే ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో కావాల్సినవి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందుబాటులోకి బస్తీ దవాఖానాలు తీసుకొచ్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా గాలికి వదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పై ఉన్న చిత్తశుద్ధి ఏంటో కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని, ఇప్పటికైనా మేల్కొని నిరుపేదలకు ఉపయోగపడే బస్తీ దవాఖానాలు విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగం మరువలేనిది




**మేడ్చల్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** గుండ్ల పోచంపల్లి పురపాలిక, బాసరెగడి గ్రామంలోని సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని కాంగ్రెస్ నేత మారేపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచనను పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ పిఎస్ ఎస్సైలు శ్రీనివాస్, జి. సురేష్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు జి శ్రీనివాస్, జి సురేష్ లో మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని తెలిపారు. శాంతి భద్రత పర్యవేక్షణలో పోలీసులు శ్రమిస్తూ సంఘ విద్రోహ శక్తులను పార దోలుతూ ప్రజలు ప్రశాంతంగా ఉండేలా శ్రమిస్తున్నారని విద్యార్థులకు వివరించారు. విద్రోహ శక్తులు, మావోయిస్టుల దాడుల్లో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేవని, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసురెగడి గ్రామంలో సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలలో పోలీసుల అమరవీరుల దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మారేపల్లి సుధాకర్ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని తెలిపారు. దేశంలో 100 కోట్ల మంది ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే పోలీసులే కారణమన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు ముఖ్యమని, ఇందుకు పోలీసులను ప్రశంసించాల్సిందేనని పేర్కొన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఆ పాఠశాల ఫాదర్ బెన్నీ ఫాదర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని సూచించారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సదర్ పండగ అంటేనే యాదవులకు ప్రత్యేకత

- కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నార్సింగిలో ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు
- పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









**రాజేంద్రనగర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** సదర్ పండగ అంటేనే యాదవులకు ప్రత్యేకత అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి లో ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాల నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదర్ పండగ లేదా దున్నపోతుల పండగ అనేది దీపావళి తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్లో సమాజం జరుపుకునే వార్షిక దున్నపోతుల పండగ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సదర్ పండగకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. దున్నపోతులను ప్రత్యేకంగా అలంకరించి డప్పు వాయిద్యాల చప్పుడుతో ఊరేగింపు నిర్వహించి యాదవ సోదరులు అందరూ ఐక్యమై పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి హర్యానా పంజాబ్ బ్ నుండి వచ్చే భారీ బలమైన ముర్ర జాతి దున్నపోతులు ఈ ఉత్సవానికి ప్రత్యేకంగా తీసుకువచ్చి పండగ నిర్వహించడం జరుగుతుందన్నారు. యాదవ సోదరులందరూ ఎంతో ఉత్సవంగా ఈ సదర్ పండుగను మునుముందు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, నాయకులు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, సదర్ ఉత్సవ కమిటీ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ లో విషాదం

**బట్టలు ఉతకడానికి వెళ్లి చెరువులో గల్లంతు అమ్మమ్మ, మనవరాలు**

**మృతి చెందిన అమ్మమ్మ, మనమరాలు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నార్సింగి పోలీసులు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి అమ్మమ్మ, మనమరాలు మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పిరంచెరువు వద్ద చోటు చేసుకుంది. నార్సింగి సిఐ హరికృష్ణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా గండి పేట మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిరంచెరువు గ్రామానికి చెందిన యూసుఫ్ బి ఆమె మనవరాల్లో సాబియా, అయేషమ్మ ముగ్గురు కలిసి బట్టలు ఉతకడానికి పీరంచెరువు గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లారు. వారు బట్టలు ఉతుకుతుండగా యూసుఫ్ బి (60) ఆమె మనవరాలు సాబియా (10) ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయారు వారికి ఈత రాకపోవడంతో చెరువులో మునిగిపోవడానికి గమనించిన అక్కడే ఉన్న మరో మనుమరాలు ఆయెషమ్మ గట్టిగా అరుస్తూ బయటకి రాక యుసుబ్బి అల్లుడు మహమ్మద్ విషయం తెలుసుకుని వెంటనే చెరువులోకి వెళ్లి అక్కడ ఉన్న స్థానికుల సహాయంతో యూసుఫ్ బి మరియు సబియా లను బయటకు తీశారు. అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రపంచమంతా నిద్రపోయినా...

# మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్

**పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము**

**పండుగలను సైతం త్యాగం చేసి ప్రజల కోసం పనిచేసేది పోలీసులే**

**కరోనా సమయంలో ప్రజలకు పోలీసు చేసిన సేవలను మరువలేము**

**నిరంతరం సూర్యునిలా రక్షిస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత**



**కూకట్ పల్లి, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు.. పోలీస్. ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో...ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా, గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా.. నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు.. ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత

# దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మారెడ్డి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని తన నివాసంలో దీపావళి పండగను తన కుటుంబ స భ్యులతో కలిసి ఉత్సాహంగా బాణా సంచా కాలుస్తూ దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ దీపావళి పండగ కాంతుల్లాగానే అందరి ఇండ్లు కలకలలాడాలని, అన్ని దోషాలు తొలగిపోయి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండే విధంగా ఆ భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





# మొబైల్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్, పత్తి విక్రయాలు

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**కనీస మద్దతు ధర క్వింటాలకు రూ. 8,110**

**'కపస్ కిసాన్ మొబైల్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్**



**యాచారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుగా 'కపస్ కిసాన్ మొబైల్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ మంగళవారం తెలిపారు. పత్తి విక్రయాల విషయమై యాచారంలోని పత్తి పొలాల్లో రవినాథ్ పర్యటించి పత్తి విక్రయాలపై రైతులకు పలు సూచనలు చేశారు. పత్తికి ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాలకు రూ. 8,110 ఉంటుందని తేమ శాతం పెరిగితే కనీస మద్దతు ధర తగ్గుతుందన్నారు. పత్తిలో తేమ 12 శాతం కంటే ఎక్కువ ఉంటే పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల సౌలభ్యం కోసం పత్తి విక్రయించేందుకు పత్తిని ఆరబెట్టి చెత్త లేకుండా శుద్ధి చేసి తద్వారా పత్తి కొనుగోలు కేంద్రం లో స్లాట్ బుకింగ్ ద్వారా విక్రయించుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకోవడం సులభమని బుకింగ్ లో ఇబ్బందులు తలెత్తితే మార్కెట్ కమిటీ కార్యాలయంలో, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి స్లాట్ బుకింగ్ చేస్తారన్నారు. రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 18005995779 నంబరు ( టోల్ ఫ్రీ) కు కాల్ చేయాలని సూచించారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు అందాలి:

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ఎర్రగడ్డ డివిజన్‌లో అంగన్వాడీ, బస్తీ దవాఖానాల తనిఖీ...**




**బోయిన్ పల్లి, అక్టోబర్ 21. (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌లో పర్యటించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన సుల్తాన్ నగర్, సౌత్ శంకర్ లాల్ నగర్‌లోని జీహెచ్‌ఎంసీ ఒవైసీ కమ్యూనిటీ హాల్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, బస్తీ దవాఖానాను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడి సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందుతున్న సౌకర్యాలు, మందుల సరఫరా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. బస్తీ దవాఖానాలో మందుల నిల్వల గురించి, వైద్య సేవల గురించి సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు, వైద్య సేవలు పేద ప్రజలకు సకాలంలో, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అధికారులకు, సిబ్బందికి పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎంబిబిఎస్ లో సీటు సాధించడం అభినందనీయం

**- భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్**

**- మౌనికకు ఘనంగా సన్మానం, రూ.25 వేల సాయం**

**యాచారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే విరామం లేకుండా పట్టుదల, కృషితో పనిచేస్తేనే విజయం లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్ అన్నారు. గడ్డ మల్లయ్యగూడకు చెందిన ఎమ్మె మౌనిక కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా మౌనిక కుటుంబీకులు క్యామ మల్లేష్ ను కలిశారు. మౌనికను ఆయన ఘనంగా సన్మానించి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మల్లేష్ మాట్లాడారు. నిరంతరం కష్టపడి పట్టుదల శ్రమతోనే ఏదైనా సాధించవచ్చు అని ఇందుకు మౌనిక నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో వైద్యం కొరకు ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలందరికీ మౌనిక వైద్య సేవల్ని అందించడంలో ముందుండాలని ఆకాంక్షించారు. మౌనికను విద్యార్థి లోకం ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. మౌనిక ఎంబీబీఎస్ లో సీటు



సాధించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మౌనిక మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబీకులు గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# పోలీసుల శాంతిభద్రతలతో సురక్షిత సమాజం

**- సిఐ నందీశ్వర్ రెడ్డి**

**- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, భారీ ర్యాలీ**

**యాచారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరి శాంతి భద్రతల పరిరక్షణలో అసువులొడ్డిన పోలీస్ అమరవీరుల త్యాగాలను నేటి సమాజం గుర్తు చేసుకోవాలని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీసులు జోవియల్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ నుంచి యాచారం చౌరస్తా వరకు భారీగా ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. విధినిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసుల స్మృత్యర్థం ప్రతి ఏటా అక్టోబర్ 21న అమర పోలీసుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటునామన్నారు. విధి నిర్వహణలో పోలీసుల పనితీరును తప్పకుండా కొనియాడాలన్నారు. నిరంతరం శాంతి భద్రతలపై పోలీసులు దృష్టి సారించడం వల్లే నేడు సమాజం సుర



క్షితంగా ఉందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి బస్తీ దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మరబోయిన రవి యాదవ్ మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి బస్తీ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం, సదుపాయాల అభివృద్ధి పట్ల బీఆర్ఎస్ పార్టీ చూపిస్తున్న అంకితభావానికి నాయకులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు కామెంట్స్ బస్తీలో ఉండే ప్రజలను సుస్తీ చేసి నయం చేసే విధంగా కేసీఆర్ గారు పనిచేసిన బస్తీ దవాఖానలు. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలేదు అన్నది. సపోర్టింగ్ స్టాఫ్ ని అడుగుతే ఆరు నెలల నుంచి జీతం రాలేదు అని అన్నది. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి. చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి 40 రకాల మందులు సప్లై లేదు అని చెప్పారు. పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు. టెస్టులలో బి12 %ఎ%3 టెస్టులకు రీ ఏజెంట్లు సప్లై లేకపోవడం వల్ల అన్ని రకాల టెస్టులు జరగడం లేదు. బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వసిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి రేవంత్ రెడ్డి కి లేదా.ఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవ డం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది. ముఖ్యమంత్రి తన గురించి ఆలోచించుకుంటాడు తప్ప ప్రజల గురించి ఆలోచించడు అని అన్నారు. హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి. కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన లేదు రేవంత్ రెడ్డికి. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ఒకనాడు అయినా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పై రివ్యూ చేసావా రేవంత్ రెడ్డి. ఈ బస్తి దవాఖానకు కరెంటు సరఫరా లేదు దొంగ కరెంటు వేసుకున్నారు. కనీసం బస్తీ దావాఖానలలో బీపీ మీటర్లు పనిచేయటం లేదు. ప్రవేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోతే సేవలు నిలిపివేస్తామని హెచ్చరించాయి. కెసిఆర్ గారి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద ?7,000 కోట్ల చెల్లింపులు చేసింది. 3000 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద అందించింది కెసిఆర్ ప్రభుత్వం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పనిచేయడం లేదు. అని అన్నారు. ఉద్యోగులకు వారి కుటుంబాలకు, జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఆరోగ్య సేవలు ఈ ప్రభుత్వం అందించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని సిబ్బంది మానేశారు. తక్షణమే ఖాళీలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ప్రజలు హైదరాబాద్ ప్రజలు గమనించాలి. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్కు ఓటేస్తే బస్తి దవాఖానలలో మందులు లేకున్నా, డాక్టర్లు లేకున్నా, వైద్య పరీక్షలు లేకున్నా నాకే ఓటేసారు అనుకుంటాడు. సీఎం తన కిట్టీ నిండుతోందా లేదా ఆలోచిస్తున్నారు తప్ప పేదల కుపయోగపడే కేసీఆర్ కిట్ల గురించి ఆయనకు ఎందుకు ?రేవంత్ రెడ్డి సర్కార్ కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలి అని తెలిపారు.



# నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం

**బైకును వెలకాల నుండి ఢీకొన్న కారు**

**బైకుపై ఉన్న దంపతులకు గాయాలు, రెండేళ్ల బాలుడు మృతి**

**దీపావళి పండుగ సందర్భంగా టపాసులు తీసుకొస్తుండగా ఘటన**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** దీపావళి పండుగ రోజు టపాసులు తీసుకుని తమ రెండేళ్ల బాబుతో బైకు పై వెళ్తున్న దంపతులను వెనకాల నుంచి కారు ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపురి టౌన్ షిప్ కాలనీలో చోటు చేసుకుంది. నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గోరపాడు గ్రామానికి చెందిన రవికుమార్ అనూష దంపతులు నార్సింగిలో నివాసముంటున్నారు. రవికుమార్ సివిల్ సప్లై ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. రవికుమార్, అనూష దంపతులు కూతురు అవిష్క, కుమారుడు కుషాణ్ బోయల్ తోకలిసి దీపావళి షాపింగ్ టపాసులు కొనుగోలు కోసం కాజాగూడ కు బైకు పై వెళ్లి తిరిగి వస్తుండగా అల్కాపురి టౌన్షిప్ వద్దకు రాగానే టాటా నెక్సన్ (%ూ 09ూజు=% 2860)కారు డ్రైవర్ ప్రవీణ్ వాహనాన్ని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ముందు వెళ్తున్న రవికుమార్ బైకును బలంగా ఢీకొట్టింది దీంతో వాహనంపై కూర్చున్న కుషాణ్ జోయల్ (2) కింద పడిపోయాడు, కారు బాలుడి పై నుండి వెళ్లడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. వెంటనే అతడిని తండ్రి రవికుమార్ దగ్గరలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు ఈ ప్రమాదంలో రవికుమార్, అతని భార్య అనుష దంపతులకు గాయాలయ్యాయి. ఎంతో ప్రేమగా పెంచుకున్న కుమారుడు తమ కళ్ళముందే మృతి చెందడంతో వారు కన్నీరు మున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు బాలుడి మృతదేహాన్ని అప్పగించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపారు.



# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**- హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)** దేశానికి సేవ చేస్తూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు వారి త్యాగాలను నెమరు వేసుకుంటూ అక్టోబర్ 21న వారిని స్మరించుకుంటూ గౌరవించుకోవడం జరుగుతుందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ అన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల చిత్రపటాల ముందు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ లతో కలిసి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న జరిగిన హాట్ స్ప్రింగ్స్ యుద్ధంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్( సిఆర్పిఎఫ్ ) బృందం చైనా దళాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిందన్నారు, చొరబాటుకు వ్యతిరేకంగా సరిహద్దును కాపాడుతూ పదిమంది భారతీయ పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ నేడు వారి కి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగా చిన్నారుల విద్యకు తొలిమెట్టుగా భవిత కేంద్రం: ఎంఈవో యం. గోపాల్

**పరిగి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్థానిక భవిత కేంద్రం దివ్యాంగా చిన్నారుల విద్యకు తొలిమెట్టుగా ఏర్పడుతుందని మండల విద్యాశాఖాదికారి యం. గోపాల్ అన్నారు. మంగళవారం ఉదయం భవిత కేంద్ర పరిశీలనలో భాగంగా ఆయన వివిధ సేవలను అలాగే రికార్డులను పరిశీలించి దివ్యాంగా విద్యార్థులకు అందుతున్న ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్యా బోధన తోపాటు ప్రత్యేక క్రీడల నిర్వాహనను పరిశీలించారు. మండలం లోని దివ్యా%శీ%గా విద్యార్థుల తల్లిదండ్రుల ఫిజియోథెరపీ సేవలను తోపాటు ప్రత్యేక విద్య సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియేథెపిస్ట్ శివప్రసాద్ రెడ్డి, ఐఇఆర్పి జ్యోతి తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

**బషీరాబాద్ అక్టోబర్ 21ప్రజా జ్యోతి** పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లుఎస్ఐనుమాన్ అలీతెలిపినవివరాలప్రకారం21నాడు సాయంత్రం సమయంలో, బషీరాబాద్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో, బషీరాబాద్ శివారులో గల దేవేందర్ సాబ్ పొలంలో పేకాట ఆడుతున్నారనినమ్మదగినసమాచారం అందింది. తదనంతరం, పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా, బషీరాబాద్ గ్రామానికి చెందిన ఈ క్రింది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట (మూడు ముక్కల ఆట) ఆడుతున్నట్లు గుర్తించారు 1. మహమ్మద్ సలీం తండ్రి పాషా మియా2. ఎం.డి. అజీమ్ తండ్రి ఎం.డి. కాషీమ్ 3. బోయిని రవి తండ్రి మొగులప్ప4. షేక్ షాబీర్ తండ్రి షేక్ మున్వార్ 5 ఈడిగి చంద్రశేఖర్ తండ్రి కాశప్ప గౌడ్పోలీసు సిబ్బంది వారిని పట్టుకుని, వారి వద్ద ఉన్న పేక ముక్కలను నగదు 4500 రూపాయలు స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



# సదర్ ఉత్సవం సాంస్కృతిక సంపదకు ప్రతీక

**- తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్**



**శామీర్ పేట్, అక్టోబర్ 21,(ప్రజాజ్యోతి)** సదర్ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సంపదకు ప్రతీకగా నిలుస్తుందనీ తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీలో మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవ వేడుకల సంబరాలు వైభవం గా జరిగాయి. యాదవ సోదరులతో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాంప్రదాయ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సమగ్రతను పెంపొందిస్తాయన్నారు. దున్నలతో తూముకుంటలో ఊరేగింపు, డ్యాన్సులు చేసి సదర్ ఉత్సవాన్ని జరుపుకున్నారు.

# శాంతి యువజన సంఘం అధ్యక్షునిగా కుమ్మరి విఠల్ ఎన్నిక

**- యువత రాజకీయంలోకి రావాలి**

**- శాంతి యువజన సంఘం ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు చాలా సంతోషం ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్ తెలిపారు**



**మొయినాబాద్ : అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ శాంతి యువజన సంఘం అధ్యక్షునిగా కుమ్మరి విఠల్ ఎన్నికయ్యారు. శాంతి యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో కుమ్మరి విఠల్ గెల ుపొందారు. హెూరాహెూరిగా జరిగిన ఎన్నికల్లో కుమ్మరి విఠల్ గెలుపొందారు. ఈ సందర్భంగా కుమ్మరి విఠల్ మాట్లాడుతూ.. శాంతి యువజన సంఘం అధ్యక్షునిగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అయితే హిమాయత్ నగర్ గ్రామంలో గ్రామసర్పంచ్ ఎన్నికల మాదిరి ఆయా యువజన సంఘాల అధ్యక్ష పదవులకు ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. వీటికి గ్రామపెద్దలు ఎంతో ప్రతీష్టాత్మకంగా తీసుకుంటారు. ఉపాధ్యక్షునిగా బుర్రకాయల సురేష్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వడ్ల కాళిదాస్ చారి గెలుపొందారు.

# నీటి సంపులో పడి పసి పాప మృతి



**షాబాద్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో నీటి సంపులో పసి పాప మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరా లలోకి వెళ్తే షాబాద్ సిఐ కాంతారెడ్డి,యస్ ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... వషాబాద్ మండలం బోడంపహాడ్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల మల్లేష్ తండ్రి అంజయ్య వయస్సు (26) షాబాద్ మండలము బోడంపహాడ్ గ్రామములో కూలి పని చేసుకు ంటూ తన సొంత గ్రామములోనే నివసిసన్నారు. మంగళవారం మల్లేష్ తన కూతురు రక్షిత (వయసు 18 నెలలు) ను వాళ్ళ అమ్మ దగ్గర వదిలేసి కూలి పనికి వెళ్లారు. చిన్న పాప ఆడుకుంటూ పక్కన ఉన్న ఆవ సుగుణమ్మ ఇంటికి వెళ్లి ఓ పెన్ గా ఉన్న సంపులో పడి మృతి చెందింది. పాప చేతిలో ఉన్న పెన్ను నీటి పై తేలి ఉండటం గమనించి పాపను బయటకు తీసే సరికి మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి మల్లేష్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నవల్గా గ్రామంలో స్మశాన వాటిక దగ్గర ఇందిరమ్మ ఇల్లు నిర్మించుట అవాస్తవం

### - బషీరాబాద్ తహశీల్దార్ సాహిద బేగం

**బషీరాబాద్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి** నవల్గా గ్రామంలో స్మశాన వాటిక దగ్గర ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని ఒక పత్రికలో రావడం జరిగింది అది అవాస్తవమని బషీరాబాద్ తహశీల్దార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ బషీరాబాద్ మండలం నవల్గా గ్రామం లో స్మశాన వాటిక దగ్గర ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని పత్రికలో రావడం జరిగింది ఇట్టి విషయంపై మండల ఆర్ఐని గ్రామ పాలన అధికారిని నవల్గా గ్రామానికి పంపించి విచారణ చేయగా అక్కడ ఎలాంటి భూ అక్రమాలు జరగలేదని స్మశాన వాటిక దగ్గర ఎలాంటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయలేదని తాసిల్దార్ అన్నారు.

## ఐక్యత, సోదర భావానికి ప్రతీకగా ఘనంగా సదర్ ఉత్సవం...

### నుచ్చు బ్రదర్స్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ...





**బోయిన్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి నుచ్చు బ్రదర్స్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం బోయిన్‌పల్లిలో ఘనంగా నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యత, సోదరభావం, సామాజిక సౌభ్రాతృత్వానికి అద్భుతమైన ఉదాహరణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రము ఖ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంఘ ప్రముఖులు పాల్గొని ముస్లిం సోదరులకు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి% -%సౌభ్రాతృత్వం కొనసాగించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సంస్కృతి క కార్యక్రమాలు, ప్రముఖుల సన్మానాలు, సామాజిక సేవా అంశాలపై చర్చలతో ఉత్సవం ఉత్సాహంగా కొనసాగింది. చివరగా దేశ అభివృద్ధి దిశగా అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని నుచ్చు బ్రదర్స్ పిలుపునిచ్చారు.

## గవర్నర్‌ను కలిసిన తల్లోజు ఆచారి



**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో మంగళవారం జాతీయ మాజీ బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మర్యాదపూర్వకంగా కలిసారు. గవర్నర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కల్వకుర్తి అభివృద్ధిపైన మరియు పలు విషయాలను గవర్నర్‌తో చర్చించినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అనేక సమస్యలను గవర్నర్‌తో విన్నవించినట్లు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు.

# మైల్వార్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల స్థలం భూ వివాదంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

**బషీరాబాద్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి** మైల్వార్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల స్థలం భూ వివాదంపై వస్తున్న వార్తలు అవాస్తవమని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ముస్లిం పెద్దలు అన్నారు మంగళవారం రోజు మైల్వార్ గ్రామానికి సందర్శించి. ఈ సందర్భంలో ముస్లిం అసోసియేషన్, ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో కబ్రిస్తాన్ పక్కన ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నారని కొంతమంది వ్యక్తులు తప్పుడు సమాచారం చేస్తున్నారు ఈ వివాదంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి భుయ్యాని శ్రీనివాస్ రెడ్డికి ఎటువంటి పాత్ర లేదని ముస్లిం అసోసియేషన్ పెద్దలు వారికి సంబంధం లేదని వారు అన్నారు. దుష్ప్రచారం, అవాస్తవ కథనాల ద్వారా సామాజిక ఐక్యతను భంగపరచడాన్ని యత్నిస్తే, చట్టం ప్రకారం చర్య తీసుకోబడుతుంది. గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజల సమక్షంలో భూమి హద్దులు పరిశీలించి, వివాదాన్ని సఖ్యంగా పరిష్కరించారు. అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రయోజనాలు లేదా మత విభేదాలు సృష్టించే ఉద్దేశంతో దుష్ప్రచారాలు చేస్తున్నారు. ఈ అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలి. బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎల్లప్పుడూ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్న నాయకులు. వారు ఏ అభివృద్ధి కార్యక్రమానికీ లేదా ప్రజా సమస్య పరిష్కారానికీ వ్యతిరేకులు కాదు అన్నారు. చివరికి నిజం గెలిచింది. ముస్లిం రాజకీయ నాయకులు మరియు కమ్యూనిటీ పెద్దలు స్వయంగా



సంఘటన స్థలాన్ని సందర్శించి, వాస్తవాలను పరిశీలించి, తమ అభిప్రాయాలను వెల్లడించారు. అక్కడ ప్రజల ఐకమత్యం చూసి కలిసికట్టుగా ఇలాగే ముందుకు సాగలని, పరస్పర గౌరవం మరియు సహకారంతోనే సమాజం నిజమైన ప్రగతిని సాధిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫర్ అసోసియేషన్, ముస్లిం పెద్దలు, మైల్వార్ గ్రామ ముస్లిం పెద్దలు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న వైన్స్ టెండర్లు

**- ఈనెల 27న కలెక్టర్ సమక్షంలో మద్యం షాపుల డ్రా తీయనున్నట్లు వెల్లడి**

**- తలకొండపల్లి మండలంలో మూడు వైన్స్ షాపులకు 141 టెండర్లు**

**- వైన్స్ టెండర్ల డ్రా విషయంలో ఆశవాదుల్లో ఉత్కంఠ**

**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్ టెండర్లు కొనసాగుతున్నాయి. వైన్స్ షాపుల టెండర్లు ఈనెల 18 వరకు గడువు ఉండగా రాష్ట్రంలో జరుగుతున్న బీసీ బంద్, బ్యాంకుల బంద్ కారణంగా దరఖాస్తు చేసుకోలేని ఆశావాదుల విజ్ఞప్తి మేరకు ఆ గడువును అక్టోబర్ 23కు పెంచినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశావాదులు రేపటి వరకు వైన్స్ టెండర్లు వేసుకోవచ్చని వారు ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం షాపుల టెండర్లను ఈ నెల 27వ



తేదీన కలెక్టర్ సమక్షంలో డ్రా తీయనున్నట్లు వారు తెలిపారు. తలకొండపల్లి మండలంలో మూడు వైన్స్ షాపులకు 141టెండర్లు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ బాధ్యనాథ్ చౌహాన్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఫార్మా రైతుల నామినేషన్లు

**నామినేషన్లు వేసిన 20 మంది భూ బాధిత రైతులు**

**ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే ఉప ఎన్నికలో పోటీ**

**గద్దెనెక్కాక రైతుల ప్రయోజనాలను విస్మరించిన కాంగ్రెస్**

**ఫార్మాసిటీ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్**

**మాటలతో మభ్యపెడితే రైతులు తిరగబడతారు**

**ప్రభుత్వంపై హెూరెత్తించిన రైతుల నినాదాలు**

**యాచారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** రైతులంతా తమకు పరిహారం వద్దని, తమ భూమే తమకు ముద్దని, వద్దురా నాయన ఫార్మసిటీ మనకొద్దు అంటూనే ఏకంగా రైతులంతా ఉప ఎన్నికల నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఫార్మాసిటీ జీవోను తక్షణమే రద్దు చేయాలని నాలుగు గ్రామాల ఫార్మా బాధిత రైతులు మంగళవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్లకు చివరి రోజు కావడంతో ఫార్మా గ్రామాల తరఫున 20 మంది నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చిన ప్రకారం ఫార్మా జీవోను తక్షణమే రద్దు చేయాలన్నారు. రైతుల అభిప్రాయాలను గౌరవించి కర్ణాటకలో భూసేకరణ రద్దు చేసినట్లు ఈ ప్రాంతంలో కూడా భూసేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంత రైతుల అభిప్రాయాలను గౌరవించకుండా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిపి తమ ప్రాంతాన్నంత బంగాళాఖాతంలో కలపడానికే నట్టేట ముంచాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే



ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇక్కడి రైతుల ప్రయోజనాలను విస్మరించి ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిపారని అన్నారు. పరిశ్రమల పేరుతో భూములు సేకరించి ఇక్కడి రైతుల్ని నట్టేట ముంచుతుందని రైతులు మండిపడ్డారు. రైతులు తమకున్న భూమితో తరతరాలుగా ఉన్న కుటుంబాలను బతికించుకుంటున్నామని జీవనోపాధికి ఆధారమైన భూములు లాక్కొని ఉద్యోగాలు ఇస్తామని ఇంకేదో ఇస్తామని కల్లబొల్లి మాటలతో మభ్యపెడితే ఇక్కడి రైతులు తిరగబడతారన్నారు. ఇక్కడ ప్రాంతంలోని చదువురాని రైతుల ఎందరో ఉన్నారని ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చారని చదువురాని రైతులందరికి తామంతా అండగా నిలుస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. గతంలో ఫార్మాసిటీ రద్దు చేయాలని రైతులంతా చేసిన పాదయాత్రకు కాంగ్రెస్ నేతలంతా మద్దతు ఇచ్చారని కానీ నేడు వెన్నంటే ఉండి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో కంపెనీలు వస్తే కొలువులు ఇస్తారనడం కల్లబొల్లి మాటలు మాత్రమే అన్నారు. ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికే ఈ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నామని రైతులు స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో బురిగళ్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. పడకల్ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో బాధిత కుటుంబానికి గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా 3వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు చౌటి విజయ్ కుమా ర్, బండగల్ల చందు, చౌటి కుమార్, బురిగళ్ల రా ములు, నాయకంటి రమేష్ తదితరులు ఉన్నారు.

